# కాంగ్రెస్ వస్తే మళ్లీ కరెంట్ కష్టాలు

- 24 గంటల ఉచిత విద్యుత్ కావాలంటే కేసీఆర్‌ను గెలిపించాలి
- సంక్షేమ పథకం చేరని ఇల్లు లేదు
- పలు గ్రామాల్లో రోడ్‌షోలో మాట్లాడిన ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్


ఇస్సానగర్‌లో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్


మల్కాపూర్‌లో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌కు బోనాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

బీబీపేట్, నవంబర్ 22 : కాంగ్రెస్ వస్తే మళ్లీ కరెంట్ కష్టాలు తప్పవని ప్రభుత్వ విప్ గంప గోవర్దన్ అన్నారు. కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్ తరపున బీబీపేట్ మండలంలోని ఇస్సానగర్, ఉప్పుర్‌పల్లి, మల్కాపూర్, తుజాల్‌పూర్, శేరీ బీబీపేట గ్రామాల్లో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ బుధవారం ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.. 2014 కన్నా ముందు రాష్ట్రం, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని అప్పుడు కేవలం రూ. 200 మాత్రమే పింఛన్ ఇచ్చేవారని అన్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పింఛన్‌ను రూ.2 వేలకు పెంచారని గుర్తుచేశారు. మహిళలకు బీడీ పింఛన్ ఇస్తున్న ఏకైక సీఎం కేసీఆరే అని అన్నారు. కేసీఆర్ ముడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని స్పష్టి చేశారు. అధికారంలోకి రాగానే అసైన్డ్ భూములకు పట్టాదారులకు హక్కులు కల్పిస్తూ అవసరం ఉన్నవారు విక్రయించుకునే అవకాశం కల్పిస్తామన్నారు. ఆయా గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. కేసీఆర్ ప్రభుత్వం అన్ని మతాలకు సమప్రాధాన్యం ఇచ్చిందని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో సరిగా విద్యుత్ సరఫరా చేయని నాయకులు ఇప్పుడు ఏం మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంట్ ఇచ్చి రైతుల కష్టాలను దూరం చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మూడు గంటల కాంగ్రెస్ కావాలా? వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చే కేసీఆర్ కావాలా? ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. కేసీఆర్‌ను గెలిపిస్తే కామారెడ్డి నియోజకవర్గం మరింత అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. రూ.400లకే గ్యాస్ సిలిండర్ అందజేయనున్నారని చెప్పారు. సౌభాగ్యలక్ష్మి కింద పేద మహిళలకు నెలకు రూ.3 వేలు, ఆసరా పింఛను నెల రూ.5016, ఆరోగ్యబీమా, ఇప్పుడున్న రైతు బంధును రూ.16 వేలకు పెరగనున్నదని బీఆర్ఎస్ మ్యానిఫెస్టో సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామాల్లో అంతకు ముందు గంప గోవర్ధన్‌కు బోనాలతో ఘనస్వాగం పలికి భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కామారెడ్డి నియోజకరవ్గ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యుడు తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్‌కుమార్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకట్‌గౌడ్, ఎంపీపీ బాలమణి, వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, సర్పంచులు కవిత రమణాగౌడ్, రాంరెడ్డి, సుధాకర్‌రెడ్డి, వర్ణ్ర‌వంతి స్వామి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి**

మాచారెడ్డి/బీబీపేట్/కామారెడ్డి రూరల్/దోమకొండ, నవంబర్ 22 : సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర యువనాయకుడు గంప శశాంక్ అన్నారు. మాచారెడ్డి మండలంలోని లచ్చాపేట, రత్నగిరిపల్లి, ఇసాయిపేట, మాచారెడ్డి గ్రామాల్లో బీఆర్ఎస్ యూత్ విభాగం నాయకులతో కలిసి బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్‌ను గెలిపిస్తే మాచారెడ్డి మండలానికి ఆరునెలల్లో కాళేశ్వరం జలాలు వస్తాయన్నారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ విభాగం మండలాధ్యక్షుడు షేక్ అజీజ్, ఆయా గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు. బీబీపేట్ మండలంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో మామిండ్ల అంజయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హోటల్‌లో పూరీలు వేసి ప్రజలకు చాయ్ అందిస్తూ కారుగుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు ఉమారాణిగౌడ్, బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి పిట్ల రాము, ఉపాధ్యక్షుడు మెహెర్ బాబాగౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. దోమకొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గండ్ర మధుసూదన్‌రావు జోగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటా ప్రచారం చేస్తూ కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాజంపేట బీఆర్ఎస్ పార్టీ కామారెడ్డి ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు నల్లవెల్లి అశోక్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి విండో చైర్మన్ రాజాగౌడ్, బీఆర్ఎస్ నాయకులు పెంజర్ల సతీశ్‌రెడ్డి తదితరులు జోరుగా ప్రచారం నిర్వహించారు.


రత్నగిరిపల్లి లో ప్రచారం నిర్వహిస్తున్న గంప శశాంక్


రాజంపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


దోమకొండ లో..


బీబీపేట్‌లో ..

## ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

కామారెడ్డి, నవంబర్ 22 : అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేలా అధికారులు చర్యలు చేపట్టాలని కేంద్ర సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీశ్ కుమార్ వ్యాస్ అన్నారు. బుధవారం ఢిల్లీ నుంచి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో శాసనసభ ఎన్నికల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం జరుగుతున్న శాసన సభ నియోజకవర్గ ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేలా అధికారులు పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టడంతోపా టు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డులు, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, బ్యాలెట్ పత్రాల ముద్రణ, ఈవీఎంల కమిషనింగ్, ఇంటి నుంచి ఓటు సేకరణ, పోలింగ్ సిబ్బంది శిక్షణ, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై ఆయా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ మాట్లాడుతూ.. జిల్లాలోని ఓటర్లందరికీ ఓటరు సమాచార స్లిప్పులతో పాటు ఓటరు గైడ్ సీ-విజిల్ యాప్ కరపత్రాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. కామారెడ్డి నియోజకవర్గంలో 39 మంది అభ్యర్థులకుగాను మూడు బ్యాలెట్ యూనిట్లు ఏర్పాటు చేస్తూ అందుకు అదనంగా అవసరమైన యూనిట్లను కేటాయించామని అన్నారు. ఈ నెల 24న సాధారణ పరిశీలకులకు శిక్షణ ఇవ్వనున్నామని చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ చంద్ర మోహన్, డీపీవో శ్రీనివాస్ రావు, డీఎల్‌పీవో సాయిబాబా, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో కాంగ్రెస్ కార్యకర్తల చేరిక


గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి


మాట్లాడుతున్న నిట్టు వేణుగోపాల్ రావు

బీబీపేట్, నవంబర్ 22: బీబీపేట్ మండలంలోని జనగామ గ్రామంలో బుధవారం కామారెడ్డి నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యుడు తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో బీబీపేట మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎక్కలగారి వెంకట్ గౌడ్, మాజీ టౌన్ యూత్ ప్రెసిడెంట్ స్వామి గౌడ్, గ్రామానికి చెందిన 20 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. జడ్పీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్‌కుమార్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, వెంకట్ గౌడ్, ఎంపీపీ బాలమణి, వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**కేసీఆర్‌కు చర్చి వాసుల మద్దతు**

కామారెడ్డి, నవంబర్ 22 : జిల్లా కేంద్రంలోని 29వ వార్డులో ఉన్న గ్లోరియల్ చర్చి సభ్యులతో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నిట్టు వేణుగోపాల్ రావు బుధవారం చర్చించారు. ఈ సందర్భంగా చర్చి సభ్యులు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్‌కు చర్చి వాసుల నుంచి పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముప్పారపు ఆనంద్, అంజద్, స్వామి, కౌన్సిలర్ మొయినుద్దీన్, చర్చి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలు చేస్తున్నవారిపై ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదుచేస్తాం..

**ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ తిర్మల్‌రెడ్డి**


మాట్లాడుతున్న ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ తిర్మల్‌రెడ్డి

భిక్కనూరు, నవంబర్ 22: కామారెడ్డి నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి డబ్బులు ఎరచూపి కుల సంఘాల పేరిట ప్రజలను విడదీస్తున్నారని ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ తిర్మల్‌రెడ్డి ఆరోపించారు. లక్షల రూపాయలు ఇచ్చి ప్రజాస్వామిక విలువలను కాలరాసి ఓట్లు అడిగే ప్రయత్నం చేస్తున్నారని, ఆయనపై ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదుచేస్తామని తెలిపారు. బుధవారం ఆయన భిక్కనూరులో విలేకరులతో మాట్లాడారు. కామారెడ్డిలో బీఆర్ఎస్ గెలిస్తే భూములను లాక్కుంటారని ప్రతిపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయన్నారు. ఆ పార్టీలకు ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. సమావేశంలో ఎంపీపీ గాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, సర్పంచ్ తునికి వేణు, రైతుబంధు సమితి మండల కన్వీనర్ రాంచంద్రం, విండో చైర్మన్ భూమయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజమౌళి, ఆలయ కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మల్లేశం, ఉప సర్పంచ్ నరేశ్, బీఆర్ఎస్ నాయకులు, మాజీ విండో చైర్మన్ నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.